మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 14 మార్చి 2025 పేజీలు 8

# ఈనెల 15 నుండి ప్రభుత్వ స్కూళ్లలో ఏఐ విద్య

## - ఆధునిక సాంకేతికతతో ప్రాథమిక విద్య బలోపేతానికి జిల్లా విద్యాశాఖ చర్యలు
## - జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు ద్వారా అమలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి కొత్తగా ప్రయోగాలను ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠన సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%)ను ప్రవేశపెట్టాలని నిర్ణయించబడింది. దీని ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలు లభిస్తాయని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ ద్వారా 13 స్కూళ్లలో అమలుకు జిల్లా విద్యాశాఖ అధికారి అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇదివరకే ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏఐ విద్యా ప్రణాళికను ప్రయోగాత్మకంగా మొదట నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్నారు.



బిజినపల్లి మండలంలోని వట్టెం ప్రాథమిక పాఠశాల, చారగొండ మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాల, కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాల, కొల్లాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎల్లూరు, ప్రాథమిక పాఠశాల ఎన్మబెట్ల, పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల గంద్రావుపల్లి, ప్రాథమిక పాఠశాల చంద్రకల్, పెంట్లవెల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల కొండూరు, తాడూరు మండలంలోని ప్రాథమిక పాఠశాల ఐతుల్, తెలకపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల ఆలేరు, తిమ్మాజీపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల మారేపల్లి, ప్రాథమిక పాఠశాల చేగుంట, వంగూరు మండలంలోని వంగూర్ ప్రాథమిక పాఠశాలను అధికారులు ఎంపిక చేశారు. ఈ 13 ప్రాథమిక పాఠశాలల్లో 1183 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యనందించేకుఎంపిక చేసి ఒక్కో పాఠశాలల్లో 5 నుండి 10 కంప్యూటర్లను సిద్ధం చేశారు. మొత్తం 13 పాఠశాలల్లో 75 కంప్యూటర్లను, హెడ్ ఫోన్స్, ఇంటర్నెట్ సదుపాయం తోపాటు ఇతర అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాట్లు చేశారు. ఆయా స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారు. %ూ×% ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఇది విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలిను మెరుగుపరచడంలో సహాయపడనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుంది. ఏఐ టెక్నాలజీ సహాయంతో వారి నేర్చుకునే విధానాన్ని విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వనున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులతో పోటీ చేసే స్థాయికి చేరుకుంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, జిల్లావ్యాప్తంగా మరిన్ని స్కూళ్లలో దీన్ని విస్తరించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

***విద్యార్థుల స్థాయిని బట్టి బోధన..*** ప్రత్యేక సాఫ్ట్వేర్తో చిన్నారులను ఆకట్టుకునేలా ఏఐ ద్వారా బోధన అందించి, ఎంపిక చేసిన 3, 4, 5 తరగతుల వారిని అయిదుగురికి ఒక బ్యాచ్ గా ఏర్పాటు చేసి, ఒక్కో బ్యాచ్కు తెలుగు వాచకం, గణిత అభ్యాసాలపై 20 నిమిషాల వ్యవదిలో ఏఐ పాఠాలను బోధించనున్నాం. ఆ విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా? లేదా అని ఏఐ గుర్తించి అర్థం కాకపోతే

మిగతా 2లో

# రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్ :** ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు కూడా పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్.డి. ఓ నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఫారం నెంబర్ 6. 7. 8 లను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం తెలంగాణ ఎన్నికల సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి హాజరయ్యారు. సీఈఓ మాట్లాడుతూ మార్చ్ 19 లోపు ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం పూర్తిచేయాలని చెప్పారు. మార్చి 22 లోపు జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను మార్చి 21 లోపు పరిష్కరించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో వారి నుంచి వచ్చే అభ్యంతరాలను స్వీకరించి పరిష్కారం చేయాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ కిషన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం

# భూసేకరణను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నారాయ ణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కోస్గి రోడ్డు విస్తరణ పనులపై కలెక్టర్ రెవెన్యూ, నీటి పారు దల శాఖ, ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని మక్తల్, నారాయణ పేట నియోజక వర్గాలలో భూసే కరణ ప్రక్రియను అధికారులు సమన్వయంతో చేపట్టాల న్నారు. భూసేకరణ ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని ఆమె అడిగారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలాం స్పందిస్తూ జిల్లాలోని మక్తల్, నారాయణ పేట నియోజక వర్గాల పరిధిలో మొత్తం 21 గ్రామాలలో 556 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉంద ని, ఇప్పటి వరకు 16 గ్రామాల లో భూసేకరణ గాను ప్రిలిమి నరీ నోటిఫికేషన్ జారీ చేయ డం జరిగిందని తెలిపారు. అయితే ఆ 16 గ్రామాలకు సంబంధించి మొత్తం 379. 07 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందన్నారు. మిగతా 5 గ్రామాలలో భూసే కరణ ప్రాసెస్ లో ఉందని ఆర్డీవో రాంచందర్ నాయక్ తెలిపారు. అంతకుముందు కోస్గి రోడ్డు విస్తరణ పనులు ఎంతవరకు వచ్చాయని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా కోస్గి పట్ట ణంలో మొత్తం 228 వ్యాపా ర, నివాస గృహాలు విస్తరణ లో పోతున్నాయని, వాటిలో 139 సొంత స్థలాలు, 89 ఖాళీ స్థలాలు ఉన్నట్లు మున్సి పల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. వీరిలో కొంతమం ది కోర్టును ఆశ్రయించారని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోస్గి రోడ్డు విస్తరణ పనులను ఎలాంటి వివాదాలు లేకుండా అర్హతను బట్టి నష్ట పరిహారం చెల్లించి ముందుకు వెళ్లాలని అవసరమైతే న్యాయ నిపు ణుల సలహాలు తీసుకోవా లని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, ఆర్డీవో రామచందర్ నాయక్, ఆర్ అండ్ బి డీ ఈ రాములు, పిఆర్ ఈ ఈ హీర్యా నాయక్, ఇరిగేషన్ ఈ ఈలు ఉదయ్ శంకర్, బ్రహ్మానందం, డి ఈ ఈ లు సతీష్, సురేష్, కోస్గి తహ సిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, భూసేకరణ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
14 మార్చి 2025

## వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఖానాపూర్ గ్రామం యాదయ్య రెండున్నర ఎకరాలు వరి నాటు కోవడం జరిగింది. బుగర్భ జలాలు మొత్తం అట్టడుగుగున చేరాయి,విద్యుత్తు సరిగ్గా ఉండటం లేదు,పంట ఎండిపోయింది.రైతుకు ఏమి చెయ్యాలో తోచక పశువులను చేను మొత్తాన్ని మేపుతున్నాడు.ప్రభుత్వం ఆదుకోవాలని రైతు యాదయ్య వేడుకుంటున్నాడు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మెటీరియల్ అందించిన కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డి

**మద్దూరు మేజర్ న్యూస్.** మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎలాంటి ఫర్నిచర్ కంప్యూటర్స్ ప్రింటర్స్ లేవని గత కొన్ని రోజుల క్రితం కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి కి మద్దూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు తెలుపగా వెంబడే కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డికి ఆయన సూచన చేసి కళాశాలకు కావలసిన పర్నిచర్ కంప్యూటర్స్ ప్రింటర్స్ 2 లక్షల విలువ గల మెటీరియల్ ఇవ్వడంతో వెంకటరెడ్డికి కళాశాల ప్రిన్సిపల్ నారాయణ గౌడ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** ,ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి మరొకరికి స్వల్ప గాయాలైన దుర్ఘటన గురువారం సాయంత్రం పర్దిపూర్, లాల్ కోట ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది .ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పర్దిపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి రాజు (31) లాల్ కోట గ్రామంలో సొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై బయలుదేరారు .జములల నాయక్ తండాకు చెందిన రమేష్ నాయక్ లాల్కోట మీదుగా తన సొంత గ్రామానికి వెళుతుండగా పర్దిపూర్ – లాల్ కోట ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకోవడంతో కుమ్మరి రాజుకు బలమైన గాయాలు కావడంతో హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. రమేష్ నాయక్ స్వల్ప గాయాలయ్యాయని ఎస్ఐ తెలిపారు.ఈ రోడ్డు ప్రమాదంపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాగ్దేవి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలం మొగల్ మడక వాగ్దేవి పాఠశాలలో "స్వయం పరిపాలన దినోత్సవం" గురువారం రోజు న జరుపుకోవడం జరిగింది. ప్రిన్సిపల్ గా సందీప్ ,వైస్ ప్రిన్సిపల్ గా అక్షయ,కలెక్టర్ గా మోహన్ ,డిఈఓ గా నందిని ,డిప్యూటీ డి ఓ గా శివ,ఎంఈఓ గ గౌతమి మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రతిభ ను చాటారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. సాయంత్రం విద్యార్థులు సంస్కృతిక కార్యమాలు నిర్వహించడం జరిగింది. పలువురు గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా వ్రాయాలి

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రానున్న పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు మనోధైర్యంతో ప్రశాంతంగా రాయాలని ప్రముఖ న్యాయవాది బెక్కె%శీ% జనార్దన్ అన్నారు. గురువారం అడ్డాకుల మండల ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సమయాన్ని వృధా చేయకుండా 9 జీపీఏ మార్కులు తెచ్చుకునే విద్యార్థులకు రూ. 5000 నగదు బహుమతి ఇస్తానని ప్రకటించారు. అదేవిధంగా మండల ఎంఈఓ కురుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్, హెచ్ఎం. జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ అడ్డాకుల మండల అధ్యక్షుడు మునగల నరేష్ మండల కార్యదర్శి ప్రశాంత్ సహాయ కార్యదర్శి కమిటీ సభ్యులు రాజు, కిరణ్, చరణ్ పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు కరువు : కోస్గిలో బిక్షాటన చేస్తున్న కార్మికులు




**కోస్గి మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు లేక అవస్థలు పడుతున్నారని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ నర్సిములు, జిల్లా ఉపాధ్యక్షులు గుండుమల్ రాములు అన్నారు.గురువారం కోస్గి శివాజీ చౌరస్తాలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితం లేదన్నారు. గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు కాగా అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని అన్నారు. కష్టజీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో కూడా నెల జీతాలు పడలేదని అన్నారు ప్రభుత్వాం జీతాలు ఇవ్వకపోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమవుతుందని, ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న లాభం లేదన్నారు. కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చెక్కులు రాసిచ్చిన నెలల తరబడి ఎస్ టి ఓ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.ఈ కుబేరుడు అకౌంట్లో ఉన్న చెక్కుల్ని వెంటనే కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకపక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం, పెట్టుబడిదారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయకష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికుల కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు,ఇక్బాల్, వెంకటయ్య,పెద్ద వెంకటయ్య, తిరుమలయ్య,రాములు, మొగులప్ప, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసి రైతులను మోసం చేస్తే కఠిన శిక్షలు

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి వి రజినీ




**వనపర్తి మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు గురువారం పెబ్బేరు మండలంలోని జనుం పల్లి గ్రామంలో ఉన్న రైతువేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు ప్రతి ఒక్క రైతు కూడా రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎం ఆర్ పీ ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల సదుపాయాలను అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. పెబ్బేరు మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు పొందడానికి అవసరమైన అర్హతలు పత్రాల గురించి రైతులకు తెలియజేశారు మరియు జి. ఉత్తరయ్య లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ మోటర్ వెహికల్ చట్టం గురుంచి మాట్లాడుతూ హెల్మెంట్, లైసెన్స్, ఇన్సూరెన్స్, ట్రిబుల్ రైడింగ్ తదితర అంశాలపై వివరించారు అదేమాదిరిగా టోల్ ఫ్రీ నెంబర్ 15100 రైతులకు ఏమైనా యిబ్బంది అయినప్పుడు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డైరెక్టర్ శివ నాగిరెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్ ఏ.ఈ.ఓ లు జయశ్రీ ఆంజనేయులు ప్రశాంత్ పాల్గొన్నారు. గ్రామానికి సంబంధించిన రైతులు మరియు తదితరుల పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి 'ఆత్మీయ పలకరింపు విద్యార్థుల గ్రామాల్లో పర్యటన..



**మక్తల్,మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న లక్ష్మణ్ విద్యార్థుల విద్యాభివృద్ధికి సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. పాఠశాల వేళలకు ముందు, అనంతరం విద్యార్థుల గ్రామాల్లో పర్యటిస్తూ వారి తల్లిదండ్రులను కలుసుకుని, విద్యార్థుల ప్రగతిపై చర్చిస్తున్నారు. ఉపాధ్యాయుడు లక్ష్మణ్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్తున్నారు. అక్కడ విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖిగా మాట్లాడుతున్నారు. విద్యార్థుల చదువులో ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ప్రగతి, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. పిల్లల చదువుపై శ్రద్ధ వహించాలని, వారిని ప్రోత్సహించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.ముఖ్యంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించారు. వారు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు తగిన సూచనలు చేస్తున్నారు. పదో తరగతి అనంతరం విద్యార్థులకు ఉన్న అవకాశాలు, ఉన్నత విద్యకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఉపాధ్యాయుడి కృషికి ప్రశంసలు ఉపాధ్యాయుడు లక్ష్మణ్ చేస్తున్న ఈ కృషికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఇతర ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 75 మంది విద్యార్థులకు ప్యాడ్ లు పంపిణీ




**దామరగిద్ధ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మొగల్ మడక జిల్లా పరిషత్ పాఠ శాల విద్యార్థులకు నారాయణ పేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరి నారాయణ బట్టడ్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్లు ,పెన్నులు,పెన్సిల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లి తండ్రులకు మరియు మీకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం (మండల విద్యాధికారి)కృష్ణా రెడ్డి, శశిధర్ ,నవ్య శ్రీ ,అంజప్పా తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ స్కూళ్లలో ఏఐ విద్య

(మొదటిపేజీ తరువాయి)

సరళమైన మార్గంలో అయ్యిందంటే మరికొంత మెరుగైన పద్ధతిలో బోధన అందిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాల ప్రమాణాలను మదింపు చేయడంతో పాటు, మునుపటితో పోలిస్తే పురోగతి ఎలా ఉందో పరిశీలించి వారి నివేదికను రూపొందిస్తాం.

***–జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్***

***విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం***

3వ, 4వ, 5వ తరగతుల్లో ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో ఆశించిన స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు. చతుర్విధ ప్రక్రియల్లో వెనుకబాటుకు గురవుతున్నారు. ఇప్పటికే పలు రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నా ఫలితాలు మెరుగుపడటం లేదు. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధ సాయంతో 3, 4, 5 తర గతుల విద్యార్థుల్లో మెరుగైన సామర్థ్యాల కోసం చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో 13 పాఠశాలలను ఎంపిక చేయగా, ఆయా తరగతుల్లో వెనుకబడిన సీ. గ్రేడ్ విద్యార్థులను గుర్తించి,ఆ విద్యార్థులకు ఈకే–స్టెప్ అనే కంపెనీ సహకారంతో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా ఏఐ బోధన అందిస్తాం. ఇందుకోసం ఆ పాఠశాలల్లో లేదా పక్కన ఉన్న ఉన్నత పాఠశాలల్లోని కంప్యూటర్లను ఉపయోగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆంగ్ల, గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన 13 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఏఐ విద్యా బోధన అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

***– ఏ రమేష్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి నాగర్ కర్నూల్***

## సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్




నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ ని వ ం షి ట గా నిర్మూలించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయిరాం, అనారు. గురువారం సంపూర్ణ సురక్ష కేంద్రం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఐసీటీసి కౌన్సిలర్ సుధాకర్ బాబు మేనేజర్ కార్తిక్ కుమార్ ఆధ్వర్యం లో సింగారం గ్రామం లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. పి. నారాయణ, డా.హరిచందన . ఐసీటీసీ కౌన్సిలర్ ఏం సుధాకర్ బాబు, శివకుమార్ వెంకటరెడ్డి శోభ నర్మదా, గోదావరి, భారతి, నరసమ్మ, నారాయణమ్మ, నారాయణమ్మ, విజయలక్ష్మి, దస్థమ్మ , బాగ్యమ్మా, సయమ్మ, ఆశా వర్కర్స్ %డ% కృష్ణ, చంద్రశేఖర్, నరసింహ, అశోక్ బాలరాజు ఆస్పత్రి సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు

### మహిళలే సమాజానికి దిక్సూచి
### ఐఎన్‌టియు సి జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు




**బిజినపల్లి మేజర్‌న్యూస్ :** సమాజంలో శరవేగంగా మహిళలు అన్ని రంగాలలో ద గా న ు క ు పో త గా న వ గా జ గా ని కి దిక్సూచిగా నేటి మహిళలు పరిణితి చెందారని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల చివరి వరకు మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఐఎన్టీయూసీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఉపాధి హామీ కూలీలతో తాపీ మహిళ కార్మికులతో మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో మనోధైర్యంతో ముందుండి తన పాత్ర పోషించాలని కోరారు గ్రామపంచాయతీ కార్మికుల ఉపాధి హామీ కార్మికుల సమస్యల గురించి ప్రభుత్వానికి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ తాలూకా ఉపాధ్యక్షులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి రింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాల బాలికలు



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర టెన్ని కైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి. హనుమంతరావు, పిఎన్. వెంకటేష్ ఆదేశాల మేరకు గురువారము పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో జిల్లా స్థాయి టెన్నికైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి .దీప ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్ మహిళల ,పురుషుల క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి ఎంపికలు 100 మంది మహిళలు పురుషులు బాలబాలికలు పాల్గొన్నారు. క్రీడా ప్రతిభను, క్రీడా మెలకువలను ప్రదర్శించిన క్రీడాకారులను రాష్ట్ర సాయి క్రీడలకు ఎంపిక చేసి వారికి మెడల్స్ ను అందజేసి ఘనంగా సన్మానించారు. సీనియర్ టెన్ని కైట్ పోటీలకు ఎంపికైన బాల బాలికలు ఈనెల 15 నుండి 16 వరకు వరంగల్ హనుమకొండ లో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారని ఆమె తెలిపారు.రాష్ట్రస్థాయి రింగ్ బాల్ క్రీడలకు బాల బాలికలు ఎంపికయ్యారని కార్యదర్శి బి. దీప తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత పిఈటి బి.గోపాలం షూటింగ్ బాల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు ఉపాధ్యక్షుడు అంజయ్య ఆచారి కార్యదర్శి రమేష్ కుమార్ వందమంది క్రీడాకారులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించిన జనసైనికులు



**మక్తల్ మేజర్ న్యూస్** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకుల సూచనల మేరకు డా.మణికంఠ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరించడంజరిగింది. డా..మణికంఠ మాట్లాడుతూ నేడు పిఠాపురంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభను జన సైనికులు, వీర మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో శ్యామ్, హన్మంత్, రామన్న గౌడ్, బాలరెడ్డి, భీమేష్, వెంకటేష్, దేవ్, ఆదిశేషులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీని సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు ఈ నెల 31 లోగా ఎల్ఆర్ఎస్ ను చెల్లించిన వారికి 25% రాయితీ ఇస్తున్న విషయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కార్యాలయంను సందర్శించి ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ పై నగర పాలక సంస్థను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లించేందుకు దరఖాస్తు చేసుకున్న లే అవుట్,ప్లాట్ యజమానులకు నగర పాలక సంస్థ మెప్మా ఆర్.పి. ల ద్వారా వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఏ విధంగా అవగాహన కలిగిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. నగర పాలక సంస్థలో 92 మంది ఆర్.పి.లు వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి ఎల్.ఆర్.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కలిగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై 25 శాతం రిబేటు ప్రకటించడం ప్రజలకు గొప్ప అవకాశం అని,ఇది తిరిగి రాదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు స్పష్టం చేయాలని చెప్పారు. ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ఎల్.ఆర్.ఎస్.రుసుం చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు .

## పట్టణంలో నివాసం ఉంటున్న పేదల అందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి

### - సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు ఎల్.దేశనాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్.** అచ్చంపేట పట్టణంలో నివాసముంటున్న నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దేశా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అచ్చంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ నాయక్ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో 2007 సంవత్సరంలో పోరాటం చేసి ఇళ్ల స్థలాలు సాధించుకున్న నిరుపేదలు ఆ ప్రభుత్వ స్థలంలో ఎలాంటి సౌకర్యం కల్పించకుండా కరెంటు మంచినీటి సౌకర్యాలు రోడ్డు సౌకర్యం లేకుండా ఇల్లు నిర్మాణం చేసుకోలేదని సాకుతో ఇచ్చిన ప్లాట్లను రద్దు చేయడం దుర్మార్గం అని కొంత భూమిలో డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసి పేదలకు ఇచ్చారని,మిగతా ఖాళీ స్థలం అట్లాగే ఉంది ఇంటి నిర్మాణం చేసుకోవడానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అట్లాంటి వాళ్లకు ఆ స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందిరానగర్, మహేంద్ర నగర్, రాజీవ్ నగర్ కాలనీలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని అట్టి కాలనీలో సిసి రోడ్లు లేక వీధి విద్యుత్ స్తంభాలు, మురికి కాలువ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్లపైనే మురికి నీరు పారుతున్నాయని పందుల బెడద తీవ్రంగా ఉందని,నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సిసి రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ నగర్ కాలనీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లాలంటే వర్షం వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలని వరకు సిసి రోడ్ వేయాలని రాత్రివేళలో వీధిలైట్లు లేక వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ మాధవికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆర్డీవో గారు మాట్లాడుతూ శనివారం రోజు కాలనీలను ప్రత్యేకంగా సందర్శించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్, నిర్మల, మండల నాయకులు సైదులు, సయ్యద్,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్,బి రాములు, వాడాల మధు,రేవల్లి సైదులు, శంకర్, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రూ 10 కోట్లతో రంగనాయక స్వామి దేవాలయం అభివృద్ధికి చర్యలు

### - శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి..





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం లోనీ శ్రీరంగాపురం సుప్ర సిద్ధ ఆలయమైన రంగనాయక స్వామి దేవాలయానికి రాష్ట్ర. దేశస్థాయి గుర్తింపు కలిగి ఉన్నదని ఈ దేవాలయం అభివృద్ధికి పది కోట్లు రూపాయలు కేటాయించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి తెలిపారు. గురువారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు రాజ వంశీయులతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీరంగ నాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా వనపర్తి సంస్థానాధీషులు ప్రతి సంవత్సరం సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది వనపర్తి సంస్థానాధీషులు సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహిస్తారు ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 30 అడుగుల ఎత్తు ఉండే రతాన్ని ప్రత్యేకంగా ఊరేగించడం ఆనవాయితీగా వస్తుంది శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు గురువారం రోజు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది తెలంగాణ ప్రజలకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు శ్రీ రంగనాయక స్వామి ఆశీస్సులు ఉండాలని మొక్కుకోవడం జరిగింది శ్రీరంగాపురం మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ గాని రోడ్లు, పార్కులు గాని రిపేరు చేయవలసి ఉంది మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఒక కోటి 50 లక్షలు తో మినీ ట్యాంక్ బండ్ గాని చరిత్ర ఆత్మక దేవాలయం చుట్టూ టూరిజం డెవలప్మెంట్ చేయవలసి ఉంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సహకారంతో శ్రీరంగాపురం దేవాలయానికి 10 కోట్లు కావాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది త్వరలోనే వనపర్తికి సీఎం వచ్చినప్పుడు టెంపుల్ పరిసరాలను అన్ని డెవలప్మెంట్ చేయడానికి కృషి చేస్తాం అని మీడియా ముందు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల ప్రజలు భక్తులు జిల్లా నాయకులు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువయ్యాయి



**వెల్దండ. మేజర్‌న్యూస్.**తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యావని అని బైరాపూర్ మాజీ సర్పంచ్ దార్ల కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తున్న రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. అత బి ఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో బైరాపూర్ వాగు ఉధృతంగా పొంగి లో లెవెల్ వంతెన కొట్టుకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. అధికారులతో మాట్లాడి తొమ్మిది కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే వంతెన, బీటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్లు పిలవడం జరిగిందని. ఆ టెండర్లు . అరవింద్ రెడ్డి కంది అనే కాంట్రాక్టర్ టెండర్ ను దక్కించుకోకున్నాడని.అప్పుడు వర్షాలు ఎక్కువ పడడంతో వరద నీరు ఉధృతంగా వచ్చాయి దీంతో పనులలో కొద్దిగా జాప్యం జరిగిందని. నేటికీ నెలలు గడుస్తున్న వంతెన పనులు ముందుకు సాగడం లేదని ఆయన అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా పాలనలో అనేక అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు గుద్దటి ప్రభాకర్. లింగం ముదిరాజ్ జంగిలి ఆనంద్.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
14 మార్చి 2025

## ఆదిత్య పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని ఆదిత్య స్కూల్లో గురువారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూసిమాట్లాడుతూ,మన దేశంలో సివి రామన్ ,కల్పనాచావ్లా,రాకేష్ శర్మ , అబ్దుల్ కలాం లాంటి ఎంతోమంది శాస్త్రవేత్తలు పుట్టిన ఈ భారత దేశంలో ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో గొప్ప సైంటిస్టులు గా ఎదగాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ వారు చేసిన ప్రయోగాల గురించి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు మరియు తమ తోటి విద్యార్థి విద్యార్థులకు వారు చేసిన ప్రయోగాలను చక్కగా వివరించారు. విద్యార్థులు, సౌమ్య, వర్షిత్, భాను శ్రీకర్ హర్షవర్ధన్ కీర్తి ప్రియ, సింధు మొదలైన వారు ప్రయోగాలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రుక్మిణి. లక్ష్మి, జోష్న, భాగ్యలక్ష్మి, శైలజ, అనురాధ మొదలైన వారు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 24మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు టీచింగ్ ఉపకరణలతో చాలా చక్కగా బోధించారు.కలెక్టర్ గా వైష్ణవి, ఎంఈఓగా బాలేశ్వరి,హెచ్ఎంగా జశ్వంత్ లు విధులు నిర్వహించారు. ముఖ్యఅథితిగా కాంప్లెక్స్ హెచ్ఎం దశరథ్ నాయక్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధ్యాయవృత్తిని ఎంచుకొని విద్యారంగానికి, సమాజానికి తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,శ్యామ్ సుందరరెడ్డి,గోపాల్ గౌడ్, రాములు, మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**వెల్దండ మేజర్ న్యూస్.** మండల పరిధి లోని పెద్దాపూర్ గ్రామంలో ని ఒాపు వ ం ఎన్ కాన్వెంట్ పాఠశాలలో గురువారం. స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఒక్కరోజు పాఠశాల ఉపాధ్యాయ. ఉపాధ్యాయినీలుగా 53 మంది వేషధారణ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా ప్రమోద్. కలెక్టర్ గా హర్షిని. అదనపు కలెక్టర్ గా హారిక. డీఈఓ గా. శ్రీ జత. డిప్యూటీ డిఈఓ గా. శివానంద యోగి. ఎంఈఓ గా లక్ష్మి ప్రియ. ఎంపీడీవో గా. కృష్ణ మనోహర్. ప్రధానోపాధ్యాయులుగా.శివ సత్యం. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ఒక్కరోజు ఉపాధ్యాయులు విద్యాబోధనను అందించారు అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఒక్కరోజు ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల. ప్రధానో ఉపాధ్యాయులు. రామస్వామి గౌడ్. ఉపాధ్యాయులు. లచ్చిరాం. పరుశరాములు. సోమరెడ్డి. స్వప్న రాణి. జ్యోతి .కవిత. సుస్మిత. సునీత. మనీషా. కవితా రెడ్డి. రాధిక. రేష్మ. శశికళ. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ శ్రీ మెల్లమాంబ జయంతి



**వెల్దండ మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ ఆవరణలో శ్రీశ్రీ కవయిత్రి మెల్లమాంబ 585 జయంతినీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా శాలివాహన సంఘం నాయకులు మాట్లాడుతూ తొలి తెలుగు కవయిత్రి సాంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులో అనువదించిన కుమ్మరి మెల్లమాంబ కావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని వారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గంగాపురం భీమయ్య. ఉపాధ్యక్షుడు దశరథం. ప్రధాన కార్యదర్శి గంగాపురం పాండు. సంఘ నాయకులు. నాగయ్య. వెంకటేష్. యాదగిరి. వెంకటేష్. భరత్ కృష్ణయ్య. స్వామి తదితరులు పాల్గొన్నారు

# బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముట్టడి

### - సిపిఎం, బీఎస్పీ ,బిజెపి నేతల డిమాండ్ - నాలుగవ రోజు రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో సమస్యల పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు గురువారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు బిఎస్పి జిల్లా ఇన్చార్జి పృథ్వీరాజ్ బిజెపి జిల్లా నేత రాజ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 1994లో ఏర్పడ్డ కాలనీలో ఇప్పటివరకు ఎలాంటి కనీస సౌకర్యాలు నోసుకోలేదని పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. బీసీ కాలనీ కి పోవడానికి దారికి అడ్డంగా ప్రైవేట్ వ్యక్తులు గోడలు కట్టారని గోడను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు లేదని కాలనీకి పోవడానికి దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గోడ తొలగించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా బీసీ కాలనీలో సీసీ రోడ్లు లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షాలు వచ్చినా బురదతో అనేక ఇబ్బందులు పడుతున్నామని సీసీ రోడ్లు వేయాలని గత పాలకులకు ఇప్పుడున్న పాలకులకు విజ్ఞప్తులు చేస్తున్న పట్టించుకోవడంలేదని నాగర్ కర్నూల్ లో ఏ మూలలో చూసినా సిసి రోడ్లు వేశారని మరి బీసీ కాలనీ వాసులు ఏమి పాపం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఇంటి నెంబర్లు లేవని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సగం చేసి వదిలేసారని అన్ని రకాల సమస్యలతో సతమవుతమవుతున్న బీసీ కాలనీ గురించి పట్టించుకుని వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ దీక్షా శిబిరం వద్దకు వచ్చి తన పరిధిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని చెప్పారని వారు తెలిపారు తక్షణమే ఎమ్మెల్యే ఎమ్మెల్సీ గార్లు కాలనీ సందర్శించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ నాయకులు బాలరాజు అంబేద్కర్ తిరుపతయ్య నిరంజన్ వెంకటయ్య రవి గోపాల్ హేమలత అమృత అంజనమ్మ , రాజేశ్వరి షాహిన్ బేగం హుస్సేన్ బి ఈశ్వరమ్మ వెంకటమ్మ కాశమ్మ, పర్వీన్ పాల్గొన్నారు. దీక్షలకు మద్దతుగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశ్యానాయక్ టిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి ఆంజనేయులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ మద్దతుగా పాల్గొని ప్రసంగించారు

# ఆపద నిద్రతో గ్రామాలలో ఆపదల నివారణ - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గ్రామస్థాయిలో సహజ , మానవ కల్పిత విపత్తులను గ్రామస్తులు ఏ విధంగా నివారించాలో అన్ని శాఖలలో ఉన్న ప్రాధాన్యతలను అందరికీ తెలుపుటకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.గురువారం జిల్లాలో జరుగుతున్న ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ చివరి రోజు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ విపత్తుల నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో 300 మంది వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు .ప్రకృతి,మానవ కల్పిత విపత్తులు జరిగినప్పుడు అధికారులు సంఘటన స్థలానికి చేరుకునే లోగా పౌరులే స్వయం రక్షణ పద్ధతులను పాటిస్తూ ఇతరుల ప్రాణాలను ఆస్తి నష్టాలు కాకుండా ఏ విధంగా నివారించాలో తెలుసుకోవాల్సిన ప్రాధాన్యత ఎంతగానో ఉందని తెలిపినారు. జిల్లాలో శిక్షణ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ నర్సింహులు, డిఎఫ్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ డి సెక్షన్ సిబ్బంది, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి అవగాహన




**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి గురువారం నాగర్ కర్నూల్ మండలం శ్రీ పురం గ్రామంలో ని జిల్లా పరిషత్ హైస్కూల్లో అవగాహన కల్పించారు లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాని నిర్వహించారు ముఖ్యఅతిథిగా శ్రీ ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల గురించి వివరిస్తూ 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లి చదువుకోవాలి అన్నారు అమ్మాయిలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలి అన్నారు బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి చెప్పాలి అన్నారు తద్వారా బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవచ్చు అన్నారు తద్వారా బాలికలకు రక్షణ లభిస్తుంది అన్నారు ఫోక్సో చట్టం అమ్మాయిలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది అన్నారు విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలి అన్నారు విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలి అన్నారు ప్యానల్ అడ్వకేట్ యాదగిరి గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా వారికి ఇష్టమైన రంగంలో ఎదిగి వారి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలి అన్నారు ఇట్టి కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు జి రమేష్ ప్యానల్ అడ్వకేట్స్ వి రాంబాబు, ప్యారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాసులు పరశురాములు విద్యార్థులు పాల్గొన్నారు

# నారాయణపేట కీర్తిని వ్యాపింపజేయాలి

### - క్రికెట్ టోర్నమెంట్ లో విజేతకు రూ.12222 బహుమతిని అందజేత - రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సమ్మర్ క్రికెట్ టోర్నీ(ఎస్.ఎస్.సీ.టీ.) ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని ఐటీఐ కాలేజ్ మైదానంలో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 5 జట్లు హెూరాహెూరీగా తలపడగా, అందులో ఎస్.ఆర్.జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.12222 బహుమతిని అందజేశారు. బుధవారం సాయంత్రం పల్ల బురుజు హనుమాన్ దేవాలయ చౌరస్తాలో ఏర్పాటు చేసిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.12222 నగదును భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచి నారాయణపేట కీర్తిని దశదిశలా వ్యాపింపజేయాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాళ్లను వెలికి తీసేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. నారాయణపేట పట్టణానికి చెందిన కరాటే, కుంగ్ ఫూ తదితర క్రీడాకారులకు ఆర్థిక సహాయం స్వెటర్లను తమ ఫౌండేషన్ ద్వారా అందజేశామని పేర్కొన్నారు. అంతకుముందు టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో ఘనంగా సత్కరించి షీల్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు పి.ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, అశోక్ కుమార్, కె.రమేష్, బి.శ్రీనివాస్, ధరణిధర్ దీక్షిత్, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, రుద్రారెడ్డి, నర్సింహులు, శివరాజ్, ఎం.సంతోష్, కృష్ణ, నగరి నాగురావు, మేంగ్జీ నందుకుమార్, బసుదే అశోక్ కుమార్, అధిక సంఖ్యలో క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామానికి చెందిన జీపీఎస్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు తపస్ సంఘం అధ్యక్షుడు షేర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్ట పడి ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ సమాజంలో ఏ స్థాయికి చేరాలన్న మొదటి అడుగు విద్యార్థి దశ నుండే ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ క్షీరలింగేశ్వర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆనంతరం కలెక్టర్‌గా శ్రావణి, ప్రధానోపాధ్యాయులుగా అనికేత్, డిఈవో శివకేశవ్, ఎంఈఓగా సాయికుమార్, ఎమ్మెల్యే గా రామ్ చరణ్, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యవహరించారు. ఆనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీకాంత చారి, ఉపాధ్యాయులు భీమ్,జీవన్, కళావతి ,స్వాతి, సుచిత్ర మంజుల ,విజయ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని ఉప్పర్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా అఖిల, డీఈవోగా నవీన్, ఎంఈఓగా అజీమ్ ప్రధానోపాధ్యాయులుగా బి నవీన్, ఉపాధ్యాయులుగా అవంతిక, హారిక, జ్యోతి, కె అవంతిక, సన, రామ్ చరణ్, అక్షయ్ కుమార్ వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు చక్కగా పాఠాలు బోధించడం జరిగింది. ఉపాద్యాయులు పడుతున్న శ్రమ బోధపడిందని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శివమ్మ, ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులు రాకేష్ కుమార్, జగదీష్, పావని తదితరులు పాల్గొనడం జరిగింది




**మాగనూర్ మేజర్ న్యూస్...** మండలంలోని మందిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎమ్మెల్యే గా వాకిటి నానీ, కలెక్టర్ గా మంజునాథ్, డీఈఓ గా. నాగేష్, ఎంఈఓగా కె. వేణు, హెచ్ఎంగా కె. కవిత బాధ్యతలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. తిమ్మన్న , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన.జి పద్మ, టీచర్స్ సరిత,. శ్రీదేవి, వెంకటలక్ష్మి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు మధ్యాహ్నబోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రతుకు(పో)రాటం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** "కూటి కోసం కోటి విద్యలు"కుటుంబ పోషణకై పోరాటం"బుక్కెడు బువ్వ కోసం ఆరాటం"ప్రమాదమని తెలిసిన ఆగని జీవన పోరాటం'' ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం,నెల్లూరు జిల్లాకు చెందిన సులమయ్య,కాటమ్మ దంపతులను సూర్య దినపత్రిక ప్రతినిధి పలకరించగా,వారు పొట్ట చేతిలో పట్టుకుని పాలమూరు జిల్లాకు వలస వచ్చామని,ప్రతిరోజు ద్విచక్ర వాహనంపై ఊరు,ఊరు తిరుగుతూ ఫినాయిల్,తాము చేతితో అల్లిన బుట్టలను అమ్ముతూ ఇద్దరి సంతానాన్ని,పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు.

# కొందరు స్వార్థం కోసం గిరిజనులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు

### -వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి -బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కొందరు తమ రాజకీయ లబ్ధి కోసం గిరిజన అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవింద్ నాయక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ బోయ, వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్ లో ప్రస్తావించిన విషయాన్ని కొందరు గిరిజన నాయకులు గిరిజన ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని గోవింద్ నాయక్ అన్నారు.అరుణ ఒక పార్లమెంటు సభ్యురాలు తన వద్దకు ఎలాంటి విశయాలు వచ్చిన వాటిని వారు పార్లమెంట్ సభలలో ప్రస్తావిస్తారన్నారు.డీకే అరుణ పార్లమెంట్ లో చెప్పినంత మాత్రాన ఎస్టీ జాబితాలో చేర్చరు. దానికి ఎస్టీ కమిషన్ ఉందన్నారు. అరుణా కూడా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చెల్లప్ప గారి చేత కమిషన్ ఏర్పాటు చేసి బోయ, వాల్మీకుల స్థితిగతుల పట్ల విచారణ జరిపిందని గుర్తుచేశారు. చెల్లప్ప కమిషన్ ఇచ్చిన నివేదికను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించారు. కేంద్రగిరిజన శాఖ ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మాత్రమే చెప్పడం జరిగిందని అన్నారు.ఈ విషయాన్ని సి.పి.ఎం నాయకులు ధర్మా నాయక్, శ్రీరామ్ నాయక్ , గిరిజన వాసులను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోకపోతే గిరిజన సమాజం నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు

# పాఠశాల దశలోనే విద్యార్థులు వారి ఆశయ సాధనకు బీజం వేసుకోవాలి

### - విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకున్న మహోన్నత వ్యక్తుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### - ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైం మేజర్ న్యూస్ :** విద్యార్థులు పాఠశాల దశలోనే తమ జీవిత ఆశయాన్ని ఏర్పరచుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ జడ్పీ హై స్కూల్ లో జరిగిన టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.చంద్ర శేఖర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..చిన్నప్పటి నుండే విద్యార్థులు ఒక ఆశయాన్ని నిర్దేశించుకొని అందుకోసం కృషి సాగించాలని అన్నారు.దీని కొరకు వివిధ రంగాలలో ఉన్నత స్థానానికి చేరుకున్న శాస్త్రవేత్తలు,విద్యావేత్తల యొక్క జీవిత విశేషాలను తెలుసుకొని ఆ స్థాయికి ఎదగడానికి పడిన శ్రమను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.అంతేగాక విద్యార్థులు బాల్యం నుంచే సంస్కారాన్ని అలవరచుకోవాలన్నారు.తల్లిదండ్రులను, గురువులను,ఇరుగు పొరుగు వారిని గౌరవించడం నేర్చుకోవాలనీ ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. తెలుగు,ఇంగ్లీష్,గణితం వంటి సబ్జెక్టుల్లో విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన ఎఫ్ ఎల్ ఎన్ టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన సంగీత, శైలజ,వర్షితలకు బహుమతి ప్రధాన%శీ% చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ. ఓ మద్దిలేటి,హెడ్మాస్టర్ లు ఉమాదేవి,వరలక్ష్మి,ఉపాద్యాయులు రవి,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

### - విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి పి మురళీకృష్ణ





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠశాల గదుల్లో చక్కటి విద్య బోధన చేశారు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.బండర్ పల్లి, ఉంద్యాల ప్రభుత్వ పాఠశాలతో పాటు మండల కేంద్రంలో సందీప ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.బండర్ పల్లి లోని మండల ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను చక్కగా బోధించారు.పాఠ్యాంశాలను బోధించిన విద్యార్థులనుమండల విద్యాధికారి పి, మురళీకృష్ణ అభినందించారు.సాందీప ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా డీఈవోగా ఫయాజ్ ఎంఈఓ గా హర్షవర్ధన్, ప్రిన్సిపల్ గా గౌతమ్,ఉపాధ్యాయులుగా 32 మంది వ్యవహరించారు.వీరికి కరస్పాండెంట్ కాంతయ్య, ప్రిన్సిపల్ కృష్ణయ్యలు బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఆయా కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం లతోపాటు ఉపాధ్యాయ బృందం, సిఆర్పిలు విజయ్ సింహ, ప్రవీణ్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

# తీవ్రమైన ఎండలకు ప్రజలు తగు జాగ్రతలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రానున్న తీవ్ర ఎండాకాలంలో వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ విసి హాల్లో వాతావరణం మార్పులు వేసవికాలం ఎండ తీవ్రత వడదెబ్బ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరు ప్రయాణాలలో త్రాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. ఎండ తగలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని ఐఎండి సూచనలు పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు మహిళలు వృద్ధులు గర్భిణీలు ఎండ పట్ల తగు జాగ్రత్త వహించాలన్నారు. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఉపయోగించాలని నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు వంటి ఇంట్లో తయారు చేసిన పానీయాలు కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలన్నారు. పుచ్చకాయ, కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు కూరగాయలు వంటి అధిక నీటి పరిమాణం గల సీజనల్ పండ్లు కూరగాయలు తినాలన్నారు. సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించాలని తలను కప్పుకోవాలని సూర్య రష్మి తగలకుండా గొడుగు టోపీ టవల్ వాడాలన్నారు. అనారోగ్యంగా భావిస్తే విపరీతమైన వేడి సమయంలో చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగాలి. వడదెబ్బ అనేది మెడికల్ ఎమర్జెన్సీ కావున అయోమయం గందరగోళం ఆందోళన చిరాకు మూర్ఛ లేదా కోమ వంటివి పెద్దలలో కలుగుతాయని, శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల వరకు ఉండి తలనొప్పి ఆందోళన, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం వంటివి కలుగుతాయన్నారు. కూలీలు పని ప్రదేశంలో చల్లని త్రాగునీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్మికులు నేరుగా సూర్య రష్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్మికులకు కూలీలకు షెడ్డు ఏరియాలో ఏర్పాటు చేయాలన్నారు. మీ ఇంటిని చల్లగా ఉంచండి షెటర్లు లేదా చలువ పందిల్ల ను ఉపయోగించండి. రాత్రివేళ కిటికీలను తెరవాలి. పగటిపూట దిగువ అంతస్తుల లో ఉండడానికి ప్రయత్నించాలని శరీరాన్ని చల్లబరచటానికి ఫ్యాన్, తడి బట్టలను ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి మూడు గంటల వరకు ఎండలో బయటకు రాకూడదనీ ఇలాంటి జాగ్రత్తలు వేసవిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం దీనికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల, డి.ఎం.హచ్.ఓ. సౌభాగ్య లక్ష్మి తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
శుక్రవారం
14 మార్చి 2025

## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా పున:ప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హెూలీ పండుగ స్వాగతం పలుకుతుందని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హెూలీరూపంలో స్వాగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైనదన్నారు.జిల్లా, నారాయణ పేట నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ శాసన సభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి గారు హెూలీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. పిల్లా పెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హెూళీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. దేశ ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరియాలి బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి కార్యాచరణ, తెలంగాణలోని దళిత బహుజన, సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందని ఆయన తెలిపారు. దేశ ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని మాజీ శాసన సభ్యులు మరియు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు స్పష్టం చేశారు.

## ముప్పై ఏళ్లు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు గ్రామాలలో మందులు పంపిణీ చేస్తున్న ఆశా కార్యకర్తలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గత్రెడ్డి పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఎన్ సి డి ప్రోగ్రామ్ లో భాగంగా గ్రామంలోని ముప్పై ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ బీపీ,షుగర్,పరీక్షలతో పాటు ఎత్తు,బరువులను గుర్తించి,అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు ఇచ్చి ,తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం వారంలో మూడు రోజులు ప్రతి మంగళవారం,గురువారం,శుక్రవారం నాడు గ్రామాలలో తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.అదేవిధంగా ఎన్ సి డి ప్రొగ్రాం కి సంబంధించి అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ బాల చంద్రమ్మ మరియు ఆశా వర్కర్లు మల్లిక, సాయిలమ్మ, నవీన మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యం సమావేశమైన జిల్లా మత్స్య సహకార సంఘం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: :** జిల్లా మత్స్య శాఖ నారాయణపేట ఆఫీస్ నందు జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్స్, కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు ఏ .కాంత్ కుమార్ మాట్లాడుతూ త్వరలో సర్వసభ్య సమావేశం నిర్వహించుటకు పలు అంశాలపై చర్చించి తీర్మానించనైనది జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక సహకార సంఘాలలో ఉన్నటువంటి సభ్యులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం అనే మెంబర్షిప్ ను ఇప్పించాలని, అలాగే జిల్లాలో మరిన్ని మహిళా సొసైటీలను ఏర్పాటు చేసే విధంగా అవగాహన తీసుకురావాలని తీర్మానించినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసింహనాయుడు గారు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ ఏ రహ్మాన్ డైరెక్టర్స్ పెద్ద విజయ్ కుమార్ గారు,హనుమంతు ఆంజనేయులు ,వెంకటేష్ శ్రీనివాస్ సరోజ ఆనంద్ ఉషనప్ప రామకృష్ణ పాల్గొన్నారు

## హెూలీ పండుగను సంప్రదాయంగా ప్రశాంతంగా జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** హెూలీ పండుగను అందరూ ప్రశాంతంగా సంప్రదాయంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.హెూలీ పండుగ సంబంధించి, రోడ్డు ప్రమా దాల నివారణ గురించి భద్రత పరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు ముందుగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది కి హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని, సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. హెూలీ పండుగ, రంజాన్ మాసం ఉన్నందున మత పెద్దలతో మాట్లాడి ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ప్రజలం తా శాంతి యుతంగా, మత సామరస్యంగా తమ పండు గలు జరుపుకోనెల చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచిం చారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించు కోవాలని సూచించారు. బహి రంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్ల కూడదు, బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభ ద్రతలకు విఘాతం కలిగిం చకుండా చర్యలు తీసుకో వాలి అని తెలిపారు. యువ త హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్ప నిసరి అని అక్కడ అవసర మైతే బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదం డ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధ తినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవిం గ్, లాంటివి యువత మాను కోవాలని సూచించారు. ప్రధాన చౌరస్తాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిం చాలని సూచించారు. ముఖ్య మైన ప్రదేశాలలో ప్రాంతా లలో, ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వ హించాలని అధికారులక ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు

## బీసీ సమాజ్ కార్యాలయంలో ఘనంగా మొల్ల జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 16వ శతాబ్దపు తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ ఇతర కుల సంఘ పెద్దలు కలిసి గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాన్య కుటుంబంలో జన్మించి తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణాన్ని రాసింది, అదే విధంగా రామాయణాన్ని అతి సులువుగా అందరికి అర్థమయ్యే విధంగా తెలుగులో రచించి కీర్తి గడిచిందన్నారు.మొల్ల శైలి చాలా రమణీయంగా, సరళమైనదిగా ఉండేదన్నారు.మొల్ల ఏ విధమైన సాంప్రదాయ విద్యను అభ్యసించలేదని, తన సహజ పాండిత్యమునకు ఆ భగవంతుడే కారణమని చెప్పుకు వచ్చేవారని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ పట్టణ ఉపాధ్యక్షుడు విశ్వనాథ్, బీసీ సమాజ్ సభ్యులు శంకర్ నాయి, శ్రీనివాస్ నాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు చేపట్టని పంచాయతీ సెక్రెటరీ

### - తగు చర్యలు తీసుకొని, విధుల నుండి తొలగించాలి : గ్రామస్థుల డిమాండ్



**దామరగిద్ద మేజర్ న్యూస్:** దామరగిద్ద మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామ ప్రజలు మండల కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ సాయి లక్ష్మీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో వలసలు నివారించాలి ,కరువు సమస్యలను అధిగమించాలనే సదుద్దేశ్యంతో " మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను ప్రారంభించి ,అన్ని చోట్లా పనులు నడుస్తుంటే మా గ్రామంలో మాత్రం ఉపాధి హామీ పనులను నిర్వహించడం లేదు. సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిన తదనంతరం గ్రామ పంచాయతీల పాలన స్పెషల్ ఆఫీసర్ లకు ఆపగిస్తే వారు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మాగ్రామానికి సంబంధించి స్పెషల్ ఆఫీసర్ గా పంచాయతీ సెక్రటరి ఉన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ మా గ్రామంలో ఉపాధి హామీ పనులను నిర్వ హించకుండా ఈ పథకానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. సదరు మేడం ఇట్టి పథకానికి సంబంధించి కేంద్రం నుండి మంజూరైన నిధులు, చేయాల్సిన పనులను గురించి ప్రజలకు అవగాహన కల్పించ లేక పోతున్నారు. గతంలో కూడా ఎంతోమంది ప్రజలు ఉపాధి పనులు చేసినా వారికి ఇంకనూ చేసిన పనికి డబ్బులు రాలేదు. సదరు మేడం ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లో తీవ్రంగా విఫలమైనారు. ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవడం కోసం సదరు మేడంని ప్రజలు ఆశ్రయిస్తే వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. గ్రామపంచాయతీలో చాలా సమస్యలు నెలకొన్నా, వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనారు. దయచేసి తమరు ఊరిలో ఆడిట్ నిర్వహించి సదరు సెక్రటరీ పైన చర్యలు చేపట్టి విధుల నుండి తోలగించగలరని మనవి.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి : సి పి ఎం. చిటికెల రామకృష్ణ సైదులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని ఆలేరుగ్రామంలోపర్యటించి గ్రామ సమస్యలపై అనేక విషయాలు గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలో ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ రావడం వల్ల ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కావడంలేదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పిందని చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని వెంటనే రైతుల రుణమాఫీ కోసం రానున్న బడ్జెట్లో బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతు భరోసా డబ్బులు (పంట సాగు సహాయం కోసం ఇచ్చే డబ్బులు) చాలా ఈడికగా కొనసాగుతున్నదని ఇంకా మూడు ఎకరాల వారికి కూడా పడలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవటానికి సిద్ధపడే అర్హులైన వారందరికీ కేటాయించాలని కంటి తుడుపు చర్యగా ఉండకూడదని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ల పేరుతో గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో కూడా కట్టలేదని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రస్తుతం ఇచ్చే ఐదు లక్షలు గతంలో ఇచ్చిన లక్ష రూపాయల కంటే ఎక్కువ ఏమీ కాదని అందుకని గ్రామంలో ఇండ్లు లేని వారిని గుర్తించి న్యాయబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోసిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కొంగరికాషన్న బాలస్వామి కుర్మయ్య ప్రసాదు కురుమయ్య పర్వతాలుతదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ గౌడ్‌కు సహాయం అందించిన కట్ట సంతోష్ కుమార్



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిరుమలాపూర్ గ్రామంలో వెంకటేష్ గౌడ్ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తక్షణ సహాయం 25000 రూ నగదు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వ్యాపారవేత్త కట్ట సంతోష్ కుమార్.మాజీ ప్రజా ప్రతినిధుల ద్వారా అందించారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను,పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 1గంట ప్రాంతంలో మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా కిష్టారం వాగు నుండి అక్రమంగా టిప్పర్ లో ఇసుక తరలిస్తున్న,జడ్చర్ల మండలం,కిష్టారం గ్రామానికి చెందిన గొడుగు యాదయ్యను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## అక్రమంగా నెమలి నారా కట్టలను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్న అటవీశాఖ అధికారులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చం పేట పట్టణంలోని వల్లంకకుంట సమీపంలో గల ఓ కట్టెల డిపో నుండి అనుమతులు లేకుండా ఉన్నటువంటి నెమలి నారా దొంగలను గురువారం ట్రాక్టర్లో తరలిస్తుండగా సమాచారం అందుకున్న అటవీశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దొంగలను ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని పట్టణంలోని అటవీ విశాఖ కార్యాలయానికి తరలించారు.

## వేరుశనగ క్వింటాలు గరిష్ట ధర 6929.



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం వేరుశనగ క్వింటాలు గరిష్ట ధర 6929, మధ్యంతర ధర 6370, కనిష్ట ధర 5010 ధర పలికిందని మార్కెట్ సెక్రెటరీ శివరాజ్ తెలిపారు. మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో రైతులకు మధ్యాహ్న భోజనం, తాగునీటి సదుపాయం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు, దళారుల చేత రైతులు మోసపోవద్దని మార్కెట్ యార్డులోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు, 91 మంది రైతులకు గాను 551 క్వింటాల వేరుశనగ ను విక్రయించినట్లు ఆయన పేర్కొన్నారు.

## తహసీల్దార్ ను సన్మానించిన పొన్నకల్ నాయకులు



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** ఇటీవల అడ్డాకుల మండల నూతన తహసీల్దార్ గా పదవి బాధ్యలు చేపట్టిన శేఖర్ ను గురువారం పొన్నకల్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ కావాలి కృష్ణయ్య, రంజిత్ రెడ్డి, మన్యంకొండ, పర్వతాలు, పార్టీ యువజన అధ్యక్షుడు, రవిసాగర్ చెన్నయ్య లు సన్మానించారు.

## ఎమ్మార్పీఎస్‌కు మద్దతుగా మండల బీజేపీ నాయకులు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ దామరగిద్ద మండల శాఖ వారు చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ దామరగిద్ద శాఖ తరపున సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మరియు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్వకేట్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోపాల్ రావు, మరియు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అబ్దుల్ నబి తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హెూలీ పండుగ మరియు రంజాన్ మాసం ఉన్నందున నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో మతసామరస్యంగా జరుపుకోవాలని ఎస్సై తెలిపారు. మజీద్ ఇమామ్లతో నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పండుగల సమయంలో అందరూ సంయమానం పాటించాలని తమ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలు జరిగే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కేంద్రంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ ను,పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 5గంటల ప్రాంతంలో చాకలిపల్లి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా చాకలిపల్లి వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుక తరలిస్తున్న,చాకలిపల్లి గ్రామానికి చెందిన మేకల రఘును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## వందోసారి కాలినడకన అలిపిరి నుంచి తిరుమలకు



**మక్తల్ మేజర్ న్యూస్** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని కొనియాడుతారు. అలిపిరి నుంచి మెట్ల మార్గం మీదుగా నడుచుకుంటూ వెళ్ళి తిరుమల చేరుకుని స్వామిని దర్శించుకుంటే కలిగే అనుభూతి వేరు. అయితే జీవితంలో ఒక్కసారి అయినా అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన దర్శనం చేసుకోవాలన్నది ఎంతో మంది కల. అలాంటిది ఒకటి రెండు సార్లు కాదు... వందో సారి అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు మఖ్తల్ వాసి, మార్కెట్ డైరెక్టర్ అయిన పసుల రంజిత్ రెడ్డి. ప్రతి నెలా క్రమం తప్పకుండా వెంకన్నను అలిపిరి నుంచి కాలినడకన వచ్చి దర్శనం చేసుకోవాలన్నది తన జీవిత కాల కోరికని, ఇలాగే స్వామి వారు అనుగ్రహించాలని అన్నారు. రైతులకు పంటలు బాగా పండి, పచ్చదనం వెల్లివిరిసి సుఖశాంతులు కలుగాలన్నదే ఒక రైతుగా తన అభిమతమని, వెంకటేశ్వర స్వామి కృప ప్రతి ఒక్కరికీ కలగాలని కోరుకుంటానని, అలాగే తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెబుతున్నారు. ?

## మరణించిన మిత్రుని కుటుంబానికి సాయం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** జనవరిలో నెలలో 14వ తేదీ సంక్రాతి పండగరోజున హైదరాబాద్ జిల్లెలగూడకు చెందిన కే.మహేష్ తుడి ఇన్ఫ్రా స్ట్రక్చర్ లో అకౌంటెంట్. తన ఇంటి ప్రక్కన ఉన్న నాలుగు అంతస్తుల భవనం పై నుంచి గాలిపటం ఎగరావేస్తూ ప్రమాదషతం కింద పడి చనిపోవడం జరిగింది. ప్రమాద బాధితుడికి బార్య, 8సంవత్సరల కొడుకు మరియు 6సంవత్సరాల కుమార్తె ఉన్నారు. ఇది గమనించిన బాధితుడి సహద్యోగులు తూడి ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఉద్యోగులు హైదరాబాద్ హెడ్ ఆఫీస్, ఒరిస్సా సైట్ మరియు కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ సైట్ లలో పనిచేసే కొందరు కలిసి మానవత్వ దృక్పధంతో బాధితుకుటుంబానికి చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చారు తమ వంతు ఆర్థిక సహయం రూ. 1,07,500/- ఒక లక్ష ఏడు వేల ఐదువందల రూపాయలుచెక్ రూపంలో అందజేశారు. అంతకముందు తూడి ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ తూడీ శ్రీనివాసరెడ్డి మంగంపల్లి వారు... రూ. 1,50,000 బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మరియు పి ఎఫ్ అమౌంట్ అలాగే ఇన్సూరెన్సు క్లెయిమ్ వ్యవహారాలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి ఆ కుటుంబానికి లబ్దిచేకూర్చే విధంగా చూస్తానని అని హామీ ఇచ్చారు. అలాగే తోటి మిత్రుని కుటుంబం ఆపదలో ఉంది అని ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం చేసిన కంపెనీ ఉద్యోగులను ప్రతిఒక్కరిని అభినందిస్తూ, వారందరికీ స్ఫూర్తిదయకంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. లిప్రమాద బాధితుడు పెద్దమందడి మండల కేంద్రానికి సంబందించిన అల్లుడ నీ వారు తెలిపారు

## ధైర్యం, స్వేచ్ఛతో మహిళ సాధికారత సాధ్యం - ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాస్




**ఆత్మకూర్, మేజర్‌న్యూస్:** మహిళలు ధైర్యంగా స్వేచ్ఛగా ఉన్నప్పుడు మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాస్ సూచించారు. ఐఎన్టియూసి మహిళా దినోత్సవ 'యాక్సిలరేట్ యాక్షన్' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూర్ లోని మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోరింగ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఉండాలని అన్నారు. లింగ సమానత్వాన్ని, హక్కులను స్వేచ్ఛగా అనుభవించినప్పుడే మహిళా సాధికారిక సాధించినట్లని చెప్పారు. ఆపదలో ఉన్న మహిళా కార్మికులకు ఐఎన్టీయూసీ అండగా ఉంటుందని, అధైర్య పడకుండా మహిళా హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని మహిళలకు బోరింగ్ శ్రీనివాస్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుశురాం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు మీసేవ పరుశరాము యాదవ్ ఈరోజు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్ను, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ వంటి ఎక్సమ్ కిట్ల ను తన సొంత డబ్బులతో అందించడం జరిగింది అంతేకాకుండా కేజీబీవీ లోని పదవ తరగతి విద్యార్థినిలు ఎవరైనా ఈ పబ్లిక్ పరీక్షలో 10/10 లేదా 9.9 మార్కు పర్సంటేజ్ సాధించిన ఎవరికైనా ఎంతమందికైనా మూడు వేల రూపాయలను బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు మంచిగా రాయాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్ మరియు శంకర్, శీను, రమేష్,శ్రీమన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారులి

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు తండా గ్రామం గ్రామంలో ప్రైమరీ స్కూల్ నందు స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా భార్గవి, డీఈవో గా లక్ష్మి , ఏ ఎం ఓ గా లక్ష్మి, గణితం మరియు పిఈటి గా , శివ చరణ్, గణిత హిందూ, హెచ్ఎం లక్ష్మి,ఉపాధ్యాయులుగా,గా సాహిధ్య, శివాని అనూష ఇతర విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తమ తమ విధులను చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మనోహర్ సందర్శించి స్వయం పరిపాలన దినోత్సవం మాట్లాడుతూ సమాజంలో అన్ని వృత్తులలో కెల్లా ఆదర్శ వంతమైన ఉపాధ్యాయ వృత్తి అని భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే గురువులు జాతి నిర్మాతలు అని, విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రకాల గౌరవప్రదమైన వృత్తులను స్వీకరించి సమాజ మరియు దేశాభివృద్ధికి వివిధ రంగాలలో అవసరమైన, నాణ్యమైన విద్యార్థులను తయారు చేయాలని వారు కోరారు.

## మండ్ల పవన్ ను సన్మానించిన మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్,, బిఆర్ఎస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామానికి చెందిన మండ్ల పవన్ కుమార్ ఇటీవల జరిగిన గ్రూప్-1లో సత్తా చాటారు.గురువారం నాడు మదనాపురం మండల మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్,మండల బిఆర్ఎస్ నాయకులు కొత్తకోట మండల కేంద్రంలోని మండ్ల పవన్ కుమార్ ఇంటిలో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.సిఐ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వహించిన పవన్ కుమార్ గ్రూప్ వన్ లో మంచి ఫలితాలు సాధించి ఉత్తమ ప్రతిభతో లక్ష్యాన్ని చేరడం అభినందనీయమని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, దుప్పల్లి మాజీ సర్పంచ్ చుక్క శివశంకర్, మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, వడ్డెవాట గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి,పవన్ కుమార్ తల్లితండ్రులు తదితరులు ఉన్నారు.

## పేట జిల్లా జడ్జిపై రాష్ట్ర బార్ కౌన్సిల్ విచారణ

### - 6వ రోజు కొనసాగిన న్యాయవాదుల వీధుల బహిష్కరణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫి పై చర్యలు తీసుకోవాలని పేట బార్ అసోసయేషన్ ఆధ్వర్యంలో గురువారం 6వ రోజు న్యాయవాదులు జిల్లా కోర్టు విధులను బహిష్కరించారు. హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం రాష్ట్ర వార్ అసోసియేషన్ అద్యక్షుడు నర్సింహ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు గిరిధర్ రావు,డి.మధుసూదన్ రావు నారాయణపేట జిల్లా కోర్టుకు వచ్చి విచారణ జరిపారు. నారాయణపేట జిల్లా జడ్జి న్యాయవాదుల పట్ల అనుచి తంగా ప్రవర్తిస్తూ కించప రుస్తూన్నారని ,కోర్టులో సిబ్బంది నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డా రని,కోర్టు సామాగ్రి కొనుగోలులో అవినీతికి పాల్పడ్డారని తక్షణమే చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు వారికి స్పష్టం చేశారు.కాగా జిల్లా జడ్జి వైఖరిని నిరసిస్తూ బుధ వారం 6వ రోజు బార్ అసోసి యేషన్ అధ్వర్యంలో న్యాయ వాదులు జిల్లా కోర్టు విధుల ను బహిష్కరిం చారు..జిల్లా జడ్జి వ్యవహా రంపై చర్యలు తీసుకోవాలని అంతవరకు పోరాటం చేస్తా మని అన్నారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ బార్ అసోసియేషన్ అద్యక్షుడు దామోదర్ గౌడ్, ప్రధానకార్యదర్శిచెన్నారెడ్డి,ఉపాధ్యక్షుడు నందు నామాజీ, కార్యదర్శిభీమ్రెడ్డి,న్యాయవాదులు రఘువీర్ యాద వ్,సీతా రామారా వు,సలీం, అమిరొద్దిన్,మల్లికార్జున్,సతీష్,మదన్,కూర్మన్న గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, న్యాయ వాదులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్...

### - ప్రయాణికుల దాహార్తిపై ధ్యాస లేని ఆర్టీసి అధికారులు
### - మార్కెట్ గోదాం ప్రమాద నిందితులెవరో తెలిసినా ఎందుకు పట్టుకుంటలేరు?
### - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ చేస్తున్నామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.మార్నింగ్ వాక్ లో భాగంగా గురువారం పెబ్బేరు పట్టణానికి విచ్చేసిన ఆయనకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు చేసి మార్నింగ్ వాక్ ప్రారంభించారు. సుభాష్ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి పెబ్బేరు మార్కెట్ యార్డులో ఏడాది క్రితం కాలిపోయిన గోదాంను పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండును సందర్శించి ప్రయాణికులతో మాట్లాడి, తాగునీటిని పరిశీలించారు. అక్కడి నుంచి సర్వే నంబర్లు 455, 456లలో బీసీలు వేసుకున్న ప్లాట్ల రాళ్లను పట్టణానికి చెందిన ఇద్దరు రెడ్డి సామాజిక వర్గం వారు పీకేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఆ ప్లాట్లను ఆయన పరిశీంచి రాళ్లు పాతించారు. అనంతరం రాచాల మాట్లాడుతూ మార్కెట్ యార్డు గోదాంలు కాలిపోయి సంవత్సరం కావస్తున్నా పెబ్బేరు పోలీసులు ఎందుకు పట్టుకోవడం లేదని ప్రశ్నించారు.కాలిపోయింది ప్రభుత్వ ఆస్తి కనుక డబ్బులు రావని, ప్రైవేటు ఆస్తులైతే నేరస్థుల వద్ద, బాధితుల వద్ద రెండు వైపుల నుంచి లంచం తీసుకోవచ్చు.. దీనికైతే ఎవరూ లంచం ఇవ్వరని పెబ్బేరు ఎస్సై నిందితులను పట్టుకోవడం లేదని ఆరోపించారు. చాలా కేసుల్లో విదేశాల్లో ఉన్న నిందితులను పట్టుకుంటున్న పోలీసులు...నిందితులెవరో ప్రాథమికంగా తెలిసినా ఇంతవరకు ఎందుకు పట్టుకోవడంలేదని, నిందితులకు అండగా ఉంటున్న నాయకులు ఎవరు? ఆ నేతలెవరో తేల్చాలని డిమాండు చేశారు. దీనిపై కొత్తకోట సీఐ, వనపర్తి డీఎస్పీ, ఎస్పీలు నోరు మెదపడంలేదని, అందుకే పెబ్బేరు ఎస్సైపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవడానికే గోదాంలను కాల్చారని, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయవద్దని కోరారు. అదేవిధంగా లంచావతారి అయిన పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డిపై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు. పెబ్బేరు ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ అధికారులపై ప్రయాణికుల భద్రతపై ధ్యాస లేదని, వారికి ఎదురవుతున్న ఇబ్బందులపై దృష్టి పెట్టడం లేదన్నారు. పెబ్బేరు బస్టాండులో ప్రయాణికులకు తాగడానికి గుక్కెడు మంచినీరు దొరకడం లేదని, ఆర్టీసి ఏర్పాటు చేసిన నల్లా నుంచి ఉప్పు నీరు వస్తోందని అన్నారు.అలంకార ప్రాయంగా నల్లాలు ఏర్పాటు చేశారని, మంచి నీరు వస్తున్నాయా ఉప్పు నీరు వస్తున్నాయా అని చూసేవారే లేరని ఫైర్ అయ్యారు. అదేవిధంగా ఏపీ బస్సులు రాత్రి సమయాల్లో పెబ్బేరు గుండా వెళ్లకుండా బైపాస్ మీదుగా వెళ్తుండటంతో మన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి మన రాష్ట్ర రోడ్ల మీద తిరిగి ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం కావాలి కాని, ఇలా రాత్రి సమయాల్లో పెబ్బేరు, కొత్తకోట అంటేనే చీదరించుకుంటున్నారని, దీనిపై ఆర్టీసీ అధికారులు ఏపీ వాళ్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పెబ్బేరు మున్సిపాటీలోని సర్వే నంబర్లు 455, 456లలో ప్లాట్లు కొన్న యజమానులు రాళ్లు పాతుకుంటే వాటిని పెబ్బేరుకు చెందిన నరసింహా రెడ్డి, వర్ధన్ రెడ్డి(సచివాలయంలో హోంశాఖ ఉద్యోగి) తొలగించగా వాటిని స్వయంగా యజమానులతో రాచాల యుగంధర్ గౌడ్ పాతించారు. అధికారం చేతిలో ఉందని వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి మాటిమాటికి ప్లాట్ల యజమానుల జోలికి వస్తే ఊరుకునేది లేదని, అతనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, నరసింహ,బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, దేవర శివ, నాగరాజు, వెంకట్రాములు, హమాలీ సంఘం, యాదవ సంఘం, వాల్మీకి సంఘం, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు

## బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి : ఏబీవీపీ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి. విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి.ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ అఖిలభారత విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ రాష్ట్ర పిలుపుమేరకు వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ డిమాండ్ చేస్తూ వనపర్తి కలెక్టరేట్ ఆదర్శ్ సురభి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90శాతం మంది విద్యార్థులు బీసీ ,యస్ సి ,యస్ టి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు). గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు. చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు,ఐటిఐ కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70శాతం ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50శాతం ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు వీసీ లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్లను నియమించలేదన్నారు.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఐటిఐ , వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు బంటి, నంద మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మిక తనికి

**గుండుమాల్ మేజర్ న్యూస్** గుండుమాల్ మండల కేంద్రంలోని జీ పీ ఎస్ పాఠశాలలో మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని తహశీల్దార్ భాస్కర్ స్వామి ఆర్ ఐ వెంకట్ రాములు పరిశీలించారు తహశీల్దార్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్నం వడ్డించే ఆహారం మెనూ ప్రకారం ఆకు కూరలు, గుడ్లు నాణ్యమైనవిగా ఉండాలని అన్నారు. విద్యార్థుల హాజరు పట్టిక బియ్యం స్టాకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానొప్పాద్యాయులు బిచ్చయ గౌడ్ ,సీ ఆర్పీ దస్తయ్య, పాండు పాల్గోన్నారు.

## హెూలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** మద్యం సేవించి బైకులపై పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.. ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు, మహిళల పట్ల మర్యాదగా ఉండాలి. రంగుల హెూలీ మీ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీజిల్లా ప్రజలు హెూలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతిలో లభించే, చర్మానికి, పర్యావరణానికి హాని కలిగించని న్యాచురల్ కలర్స్ ను వినియోగించి, ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు మరియు వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరడం కఠినంగా నిషేధించబడింది జిల్లా ప్రజలు,యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్ళు చల్లకూడం వంటివి చేయకూడదు అన్నారు. బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను తరుచూ గమనిస్తూ వారికి సరైన మార్గాలను నిర్దేశించాలన్నారు. యువత వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. హెూలీ పండగ సందర్భంగా 14-03-2025 నాడు 6:00 గంటల నుండి 12 గంటల వరకు హెూలీ పండుగ జరుపుకోవాలని ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని సూచించారు. ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ వనపర్తి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ హెూలీ పండగ శుభాకాంశాలు తెలియజేశారు.

## వందేళ్ల ప్రజా పోరాటాల చరిత్ర సిపిఐ సొంతం: విజయ రాములు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** భారతదేశంలో వందేళ్ళ ప్రజా పోరాటాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు అన్నారు. మార్చి 23న జిల్లా కేంద్రంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య సమావేశంలో మాట్లాడారు. ముందుగా శతజయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగాపాల్గొంటారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన తొలి పార్టీ సిపిఐ అన్నారు. బిజెపి పూర్వరూపం జనసంఘ్ అన్నారు. అనేక రూపాలు మార్చుకొనినేడు బిజెపిగా మారిందన్నారు. 1885లో జాతీయ కాంగ్రెస్ గా అవతరించిన కాంగ్రెస్ అనేక రూపాలు మార్చుకొని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అయిందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి నేటి వరకు అదే పేరుతో కొనసాగుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలోకమ్యూనిస్టు యోధులు ప్రాణత్యాలు చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ కోసం పోరాడింది అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర దేశంలో ఏ పార్టీకి లేదన్నారు. 1952 లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి నెహ్రూ కంటే అధిక మెజార్టీతో ఎంపీగా గెల్పొందారున్నారు. ఆనాటి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించింది కూడా రావి నారాయణరెడ్డి అని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంతో సంబంధం లేకుండా తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. ఘన చరిత్ర గల సిపిఐ శతజయంతి ఉత్సవాలు వనపర్తి జిల్లా కేంద్రంలో మార్చి 23న భగత్ సింగ్ జయంతి రోజు జరుపుకోవటం గర్వకారణం అన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ, దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో గొప్ప సభ జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ పోరాట ఉద్యమ స్ఫూర్తిని చాటాలన్నారు.సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎత్తం మహేష్ , విష్ణు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యాపకునికి అభినందనలు తెలిపిన రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సి కృష్ణయ్య



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** నాగర్కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నరసింహస్వామి అయిదు ఉద్యోగాలకు అర్హత సాధించడం జరిగింది. ఐదో ఉద్యోగంగా ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ గా నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకొని, ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దమందడిలో జైన్ అవుతున్న శుభ తరుణములో వనపర్తి జిల్లా రజక ఉద్యోగుల సంఘం తరఫు నుండి సంఘం అధ్యక్షులు సి కృష్ణయ్య నరసింహ స్వామి ఇంటికి వెళ్లి గ్రీన్ పెన్ బహుకరిస్తూ, హృదయపూర్వక అభినందనలు నరసింహ స్వామికి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, కోడేరు మండలం మైలారం గ్రామానికి చెందిన బాలయ్య కుమారుడు చిన్న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నరసింహస్వామి, కష్టపడి చదివి టీజీటీ, పీజీటీ, జేఎల్, టీజీటీ సోషల్, టీజీపీఎస్సీ జేఎల్ ఇంగ్లీష్లో ఉద్యోగాలకు అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. నరసింహ స్వామి ఇష్టంతో శ్రద్ధగా చదివి, పేదరికం అడ్డు కాదని నిరూపించాడు. దేశ నవభారత నిర్మాతలు, భావి భారత పౌరులను తీర్చిదిద్దే విద్యావ్యవస్థలోకి అడిగిడుతున్న తరుణం చాలా శుభ పరిణామం అని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహస్వామి నూతన జూనియర్ లెక్చరర్ మాట్లాడుతూ, చిన్నప్పుడు నుండి చదువు పట్ల నాకు ఆసక్తి ఇష్టం ఉండేది అని, నా కుటుంబ సభ్యులు, నా గురువర్యుల సూచనలతో చదవడం జరిగిందని తెలిపారు. ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దమందడిలో జైన్ అయినట్లు తెలుపుతూ, ఆ కళాశాల ప్రిన్సిపల్ భీమ్ సెన్, కళాశాల అధ్యాపకులు, కళాశాల బోధ నేతల సిబ్బంది స్వాగతించి , వారు గ్రీన్ పెన్ బహుకరించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, కళాశాల అభివృద్ధి కోసం నా వంతుగా, అందరితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహస్వామి కి, వనపర్తి జిల్లా రజక ఉద్యోగుల సంఘం తరపునుండి సంఘం అధ్యక్షులు సి కృష్ణయ్య, శేఖర్ కార్యదర్శి అభినందనలు తెలియజేశారు.

## ఏప్రిల్ 9 నుండి 17 వరకు సమ్మేటివ్ 2వ పరీక్షలు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన సమ్మేటివ్ 2వ-పరీక్షల షెడ్యూల్ ను బుధవారం విడుదల చేశారు.సమ్మెటివ్ -2 వ పరీక్షలు ఏప్రిల్ 9 నుండి 17 వరకు నిర్వహిస్తారు.1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఉదయం 9 గంటల నుండి 11:35 వరకు, 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుండి 11:45 నిమిషాల వరకు, 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఒకటవ తరగతికి ఏప్రిల్ 11న తెలుగు ,12న ఆంగ్లము, 15న గణిత పరీక్షలు నిర్వహిస్తారు.5వ తరగతి విద్యార్థులకు 9వ తేదీన తెలుగు ,10 న హిందీ, 11న ఆంగ్లము ,12 తేదీన సాంఘిక శాస్త్రము, 15న జనరల్ సైన్స్ ,7వ తరగతికి 9వ తేదీన తెలుగు ,10వ తేదీన హిందీ ,11వ తేదీన ఆంగ్లము ,12వ తేదీన సాంఘిక శాస్త్రము 15వ తేదీన సామాన్య శాస్త్రము నిర్వహిస్తారు. 8వ తరగతికి 9న తెలుగు, 10న హిందీ, 11న ఆంగ్లము, 12న గణితము, 15న భౌతిక రసాయన శాస్త్రము, 16న జీవశాస్త్రము, 17న సాంఘిక శాస్త్ర పరీక్షలు నిర్వహిస్తారు .9వ తరగతికి 9న తెలుగు, 10వ తేదీన హిందీ, 11వ తేదీన ఆంగ్లము, 12వ తేదీన గణితము, 15వ తేదీన భౌతిక శాస్త్రము, 16వ తేదీన జీవశాస్త్రము, 17వ తేదీన సాంఘిక శాస్త్ర పరీక్షలు నిర్వహిస్తారు .జవాబు పత్రాల మూల్యాంకనము నిర్వహించిన పిదప ఏప్రిల్ 23న విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేస్తారు. అదే రోజు పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో చర్చించాలని తెలిపారు. జవాబు పత్రాల మూల్యాంకన అనంతరం ఏప్రిల్ 9 నుంచి మార్కులను ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని తెలిపారు.

## సంక్రమిత. అసంక్రమిత వ్యాధులను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలి

**- వైద్యశాఖ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్** జిల్లాలో సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి, మధుమేహం, వేసవి కాలంలో వచ్చే వడదెబ్బలను అరికట్టేందుకు వైద్య శాఖ ద్వారా చేపడుతున్న చర్యల పై గురువారం కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. మిషన్ మధుమేహ ద్వారా జిల్లాలోని 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి నివారణకు అవగాహన, మందులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ఇప్పటి వరకు దాదాపు 70 శాతం పూర్తి అయ్యిందని మిగిలినవి మార్చి 25 లోపు పూర్తి చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. జిల్లాలో మధుమేహం బారిన పడకుండా ఉండటానికి, వచ్చినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లలో మార్పులు, వ్యాయామం పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా గోడపత్రికలు చేయించి ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అనుమానిత లక్షణాలు ఉన్న క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని ఏ ఒక్క అనుమానితున్ని వదిలిపెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు. దాదాపు 99 శాతం ప్రక్రియ పూర్తి అయ్యిందని మిగిలిన ఒక్క శాతం సైతం త్వరలో పూర్తి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి తెలిపారు. క్షయవ్యాధి నిర్ధారణకు గల్లా పరీక్షతో పాటు ఎక్సరే తీసి క్షయవ్యాధి నిర్ధారణ పకడ్బందీగా చేయాలని సూచించారు.వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా అవగాహనతో పాటు అవసరమైన మందులు అన్ని ప్రాథమిక కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధిహామీ లో పనిచేసే వారికి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎవరైనా వడదెబ్బకు గురి అయితే సెలైన్, అవసరమైన మందులు ఇచ్చి పూర్తిస్థాయి వైద్యం అందించే విధంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన సలహాలు సూచనలు ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు. డా. పరిమళ, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత

**- మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..**

**- కొమ్ము చెన్న కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మాదిగలకు రిజర్వేషన్ వాటా జనాభా దామాషా ప్రకారం కల్పించాలని కొమ్ము చెన్న కేశవులు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మచ్చ తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు జరుగుతున్న రిలే దీక్షలు 4వరోజుకు చేరింది. ఈ దీక్షకు ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని లేనిపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగలనుండి తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భారీ ఎత్తున పోరాటం చేస్తున్న పోరాటం విజయం సాధించిందని సంబరాలు జరుపుకునే తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ముకాస్తూ మాదిగలకు రిజర్వేషన్లలో ద్రోహం చేస్తూ మాదిగల ఇండ్లలో ఆనందం లేకుండా మాలల పక్షపాతిగా మారిపోయి ఒక నియంత లాగా పాలిస్తున్నాడని రేవంత్ రెడ్డి పాలన ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దించే సత్తా మాదిగలకు ఉందని తెలిపారు. నిండు అసెంబ్లీ సాక్షిగా ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేస్తానని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఎవరికి తలగి మాట మార్చాడో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా మాదిగలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాబోయే రోజుల్లో అసెంబ్లీ కూడా పోకుండా ఆయన ఓడిస్తామని హెచ్చరించారు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరికి నిరసనగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎలాంటి త్యాగాలకైనా మేము సిద్ధమేనని తెలియజేశారు రాబోయే రోజుల్లో మాదిగల నుండి నిరసన వస్తే ఏ స్థాయిలో ఉంటుందో రేవంత్ రెడ్డికి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ..గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త తగుల వెంకటస్వామి మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎద్దుల వెంకటేష్ మాదిగ పెబ్బేరు మండలం అధ్యక్షులు అడ్డాకుల పవన్ కళ్యాణ్ మాదిగ గోపాల్పేట మండల కన్వీనర్, గుడిసె వేణు మాదిగ పెబ్బేరు మండల నాయకులు గంధం శివకుమార్ ఎమ్మార్పీఎస్ పెబ్బేరు మండల అధ్యక్షులుపరుశురాములు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, బాబురావు మాదిగ, వంశి మాదిగ, వీరపాగ శివాజీ మాదిగ,శరత్ మాదిగ నాగన్న మాదిగ సింగర్ జానపద కళాకారుడు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంచి నీటి ఎద్దడి , పట్టించుకోని అధికారులు



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో తీవ్ర మంచి నీటి సమస్య నెలకొందని మండల బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి గజలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోయి ఇప్పటికే 15 రోజులు గడుస్తున్న అధికారులు సమస్యను పరిస్కరించలేదన్నారు. దీనితో గ్రామాలలో నీటి ఎద్దడి తీవ్రతరం కావడంతో దూరప్రాంతాల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితి నెలకొందని అయన మండిపడ్డారు.ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు తక్షణమే గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చాల్సిందింగా ఆయన డిమాండు చేశారు.

## పడకేసిన అభివృద్ధి



**కోస్గిమేజర్ న్యూస్:**కోస్గి పట్టణ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పట్టణ అభివృద్ధి ముందుకు సాగడం లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ ఆరోపించారు.గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ని కోస్గి మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.కోట్లాది రూపాయల నిధులు మంజూరు అయిన కమిషనర్, ఏ ఈ గార్ల దృష్టికి తీసుకువచ్చిన వార్డులలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని అన్నారు.స్థానిక శివాజీ చౌరస్తా నుండి సయ్యద్ పహాడ్ వరకు గల రహదారిలో గత కొన్ని రోజులుగా విద్యుత్ లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.నిరంతరం వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## 15 నుండి ఒంటిపూట బడులు

**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల అనుసారం 2024-25 విద్యాసంవత్సరంకు సంబంధించి మార్చి 15 నుండి ఒంటి పూట బడులు నిర్వహిస్తామని డిఇఓ ఏ ప్రవీణ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉదయం 8 గంటలనుండి 12 గంటల 30 నిమిషాల వరకు తరగతులు నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు తరగతులు నిర్వహించాలన్నారు. సమయపాలన పాటించని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయని డీఈవో తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ 25% రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### - మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** ఎల్ ఆర్ఎస్ 25 శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్స్, ఎల్టిపీస్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ అనాథరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు అనాథరైజ్డ్ లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25% రాయితీ లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 28 తేదీ 20.02.2025 ద్వారా ఎల్ ఆర్ ఎస్ కట్టుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ రిజిస్ట్రార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్ తో పాటు , ఎల్టిపీలు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్లో 20వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

**- డి-1, డి-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు - మిగిలిన వారి ఆచూకీ కోసం కుటుంబీకుల ఎదురుచూపు**

**- నిరంతరాయంగా కొనసాగుతున్న డీ-వాటరింగ్ ప్రక్రియ - డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్**





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ కార్యాలయంలో సహాయక చర్యలపై డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, తదుపరి చర్యలపై చర్చించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ, ఏ రోజుకు ఆ రోజు చేయవలసిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ఎస్-ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నట్లు, ప్రమాద ప్రదేశంలో తవ్వకాలు జరుగుతున్న డి-1, డి-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు తెలియజేశారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ యొక్క భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కూడా కొనసాగుతున్నట్లు తెలియజేశారు. డి-1, డి-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు, టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు ఈ సమీక్ష సమావేశంలో, అన్వి రోబోటిక్స్, హైడ్రా అధికారులు, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న అన్ని బృందాల అధికారులు హాజరయ్యారు.

## చిరుధాన్యాల ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** చిరుధాన్యాల ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు గురువారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆహారం తో ఆరోగ్యం లో భాగంగా చిరు దాన్యాల వంటకాల పై శిక్షణా, మానవ అక్రమ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు చిరు ధాన్యాలతో మిల్లెట్ రాం బాబు 10 రకాల వంటకాలు డెమో నిర్వహించారు.వంటకాలు మహిళా సభ్యులకు,అతిథులకు వడ్డించారు మానవ అక్రమ రవాణా ప్రధాన సమస్య గా ఉందని, మహిళ సంఘాల సభ్యులు అప్రమత్తంగా గ్రామ స్థాయిలో మహిళలకు అవగాహన కల్గిస్తూ ఐక్యంగా,సంఘటితంగా సామాజిక రుగ్మతలను రూపుమాపాలని తెలిపారు. డి.ఆర్.డి. ఓ నర్సింహులు,అదనపు డి.ఆర్.డి. ఓ జోజప్ప,డి.ఎఫ్. ఓ సత్య నారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి రజిత, కార్యదర్శి సుమతి, కోశాధికారి అనిత , డిపిఎం ఎస్. నాగమల్లిక, సీసీలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతులకు 20 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుంది**

**- జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కో కన్వీనర్ జరుప్లా దశరత్ నాయక్**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా ఆదివాసి కోకన్వీనర్ జరుప్లా దశరత్ నాయక్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల ఆశలు, ఆకాంక్షలను అమలు పరిచేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని నిరుద్యోగులకు భరోసా కల్పిస్తూ ఉద్యోగాల నోటిఫికేషన్లు, నియామకం పారదర్శకంగా అమలు చేసే విధంగా చూస్తున్నారని 15 నెలల కాలంలోనే 55వేల ఉద్యోగాలు కల్పించారని రైతులకు సుమారు 20 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కే రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఎన్నో ఏళ్లుగా ఏ ప్రభుత్వం చేయలేని బీసీ కుల గణనను కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు, ఐదు వందలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందితుందని అసెంబ్లీలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు తెస్తారని ఆశిస్తున్నామని దశరథ్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు

## మార్కెట్‌లో ఆక్రమణల తొలగింపు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట కూరగాయల మార్కెట్ లో రొడ్డును ఆక్రమించి షెడ్లు వేసుకుని వ్యాపారాలు సాగిస్తున్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ భోగేష్వర్ అధికారులను ఆదేశించారు.గురువారం బోయ లక్ష్మణ్ దుకాణం ముందు ఉన్న షెడ్డును తొలగించారు.దాంతో ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తనది మాత్రమే ఎందుకు తొలగిస్తున్నారు అని కమిషనర్ తో వాదనకు దిగారు. రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని కమిషనర్ తెలిపారు. రోడ్డును ఆక్రమించుకున్న అన్ని షెడ్లను తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757